


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఆగస్టు 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ముక్కలు చేసి మూసీలో పడేసి.. భర్త కిరాతకం





- ఐదు నెలల గర్భవతిపై అనుమానంతో భర్త కిరాతకం
- మొండెం ఇంట్లో దాచి మిగిలిన భాగాలు మూసీలో పడేసిన వైనం
- ఆపై భార్య కనిపించట్లేదంటూ పోలీసు కేసు పెట్టేందుకు ప్రయత్నం
- 'మీర్‌పేట్'ఉదంతాన్ని మరువక ముందే బోడుప్పల్‌లో అదే తరహా ఘటన

మేడిపల్లి: భాగ్యనగరంలో మరోసారి 'మీర్‌పేట్'తరహా కిరాతకం వెలుగుచూసింది. గతేడాది కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న ఓ యువకుడు భార్యపై అనుమానంతో ఘాతుకానికి పాల్పడ్డాడు. ఐదు నెలల గర్భిణి అనే కనికరం కూడా లేకుండా భార్యను పక్కా పథకం ప్రకారం హతమార్చి ఆపై మృతదేహాన్ని హాక్సా బ్లేడ్‌తో ముక్కలు చేసి పలు భాగాలను మూసీలో పడేశాడు. అనంతరం ఏమీ ఎరుగనట్లు భార్య కనిపించట్లేదంటూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు.

2లో



## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

- పోలవరంపై చంద్రబాబుకు సవాల్ విసిరిన అంబటి రాంబాబు
- దీటుగా బదులిచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- జగన్ ప్రభుత్వ హయాంలోనే పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని ఆరోపణ
- రివర్స్ టెండరింగ్ పేరుతో డయాఫ్రం వాల్‌ను ధ్వంసం చేశారని తీవ్ర విమర్శ
- కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేశామని వెల్లడి
- 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తామని ధీమా

2లో



## అర్థవంతమైన చర్చలు లేకుంటే... సభలు జీవచ్ఛవాలే!: అమిత్ షా

- స్పీకర్ల సదస్సులో అమిత్ షా
- సభాపతి స్థానం ఔన్నత్యం పెంచాలని పిలుపు

2లో



## మీ అభిప్రాయం ఏంటి?

- ఏజీతో సమావేశమైన మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటాపై కసరత్తు షురూ
- నేడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఢిల్లీలోని న్యాయ కోవిదుల



# బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై

- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?
- 20 నెలల్లోనే ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

మియాపూర్: రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఉప ఎన్నికలు రానున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అవే బైబై ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని సవాల్ విసిరారు. మియాపూర్ నరేన్ గార్డెన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు.

# ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం

రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా

మిగతా 2లో



## నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం

- సీపీఐ నేత సురవరం భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళి
- హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో పార్థివ దేహానికి పుష్పాంజలి
- సురవరంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- ప్రజాహితం కోసం ఎన్నో పోరాటాలు కలిసి చేశామన్న చంద్రబాబు
- ఆయన మరణం తెలుగు వారికి తీరని లోటని వ్యాఖ్య
- సురవరం పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారని వెల్లడి

# సురవరం పేరును శాశ్వతం చేస్తాం

- మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- జీవితాంతం సిద్ధాంతానికి కట్టుబడిన నేత సురవరం: సీఎం



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని, అందులో భాగంగానే దివంగత కమ్యూనిస్టు అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఉద్యాన వర్సిటీకి, జైపాల్‌రెడ్డి పేరును పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టామని, అలాగే సురవరం విషయంలో కూడా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. శనివారం రాత్రి మరణించిన సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయానికి ఆదివారం మఖ్దూమ్ భవన్‌లో సీఎం నివాళు లర్పించారు. అనంతరం సీపీఐ నేతలు నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి

2లో



## అందరూ చట్టపరిధిలో పనిచేయాల్సిందే

- సినీ నిర్మాతలు, దర్శకులతో సీఎం రేవంత్‌రెడ్డి
- అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన తెలుగు సినిమా
- ఇలాంటి పరిస్థితుల్లో వివాదాలు ఉండకూడదు
- త్వరలో సినీ కార్మికులను పిలిచి మాట్లాడతా
- స్కిల్ యూనివర్సిటీలో సినీ పరిశ్రమకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం: సీఎం

# ముక్కలు చేసి మూసీలో పడేసి.. భర్త కిరాతకం

(మొదటి పేజీ తరువాయి)

నిందితుడిని ఆదివారం అరెస్టు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆర్య సమాజ్‌లో కులాంతర వివాహం: మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డి, హతురాలి కుటుంబీకుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన సామల మహేందర్‌రెడ్డి (27) అదే గ్రామానికి చెందిన స్వాతి అలియాస్ జ్యోతి (21) ప్రేమించుకున్నారు. పెద్దలను ఎదిరించి గతేడాది జనవరిలో కూకట్‌పల్లిలోని ఆర్య సమాజ్‌లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఆపై రాజీపడిన కుటుంబీకులు గ్రామంలో మరోసారి వివాహ తంతు నిర్వహించారు. పెళ్లయ్యాక బోడుప్పల్‌కు వచ్చి శ్రీనివాస్ నగర్‌లో కాపురం పెట్టారు. మహేందర్‌రెడ్డి బైక్ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా అతని భార్య పంజగుట్టలోని ఓ కాల్ సెంటర్‌లో పనిచేసేది. అయితే నెలపాటు సజావుగా సాగిన వారి కాపురంలో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. భార్యపై అనుమానం పెంచుకున్న మహేందర్‌రెడ్డి పదేపదే సూటిపోటి మాటలతో వేధించడంతో స్వాతి ఉద్యోగం మానేసింది. అయినప్పటికీ వేధింపులు ఆపకపోవడంతో గతేడాది ఏప్రిల్ 22న భర్తపై వికారాబాద్ మహిళా ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇరువురికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే గ్రామ పెద్దలు సైతం భార్యాభర్తల మధ్య రాజీ కుదిర్చారు. దీంతో గతేడాది జూన్ నుంచి మళ్లీ ఇరువురూ కలిసి గత నెల వరకు వికారాబాద్‌లోనే ఉన్నారు. దాదాపు 20 రోజుల క్రితం మళ్లీ నగరానికి వచ్చిన ఈ జంట.. శ్రీనివాస్ నగర్‌లోని అదే ఇంట్లో అద్దెకు దిగింది. ప్రస్తుతం ఐదు నెలల గర్భిణి అయిన స్వాతి వైద్య పరీక్షల నిమిత్తం ఈ నెల 27న వికారాబాద్ వెళ్లి ఆపై పుట్టింటికి వెళ్లి ఉంటానని భర్తకు చెప్పింది. దీనికి మహేందర్ అంగీకరించకపోవడంతో ఇరువురి మధ్యా వాగ్వాదం జరిగింది. అప్పటికే ఆమెపై కక్ష పెంచుకున్న మహేందర్‌రెడ్డి ఈ పరిణామంతో భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. తన పథకాన్ని అమలు చేయడం కోసం బోడుప్పల్‌లోని ఓ హార్డ్‌వేర్ షాపు నుంచి హాక్సా బ్లేడ్ కొని ఇంట్లో దాచాడు.

**గొంతు నులిమి చంపి, ముక్కలు చేసి...**

శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేందర్‌రెడ్డి.. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తిరిగి వచ్చి భార్యతో మరోసారి గొడవపడి ఆపై గొంతునులిమి చంపేశాడు. మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచి హాక్సా బ్లేడ్‌తో కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేశాడు. మొండాన్ని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి గదిలోనే దాచి మిగిలిన శరీర భాగాలను మరో కవర్‌తోపాటు బ్యాక్‌ప్యాక్‌లో పెట్టుకున్నాడు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై బయలుదేరి ప్రతాప్‌సింగారం ప్రాంతంలోని మూసీ వంతెన పైనుంచి వాటిని నదిలో పడేసి ఇంటికి తిరిగి వచ్చాడు. ఆపై తన సోదరికి ఫోన్ చేసి భార్య కనిపించట్లేదని.. ఉప్పల్ ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేస్తానని చెప్పాడు. ఉప్పల్ ఠాణాకు వెళ్లిన మహేందర్‌రెడ్డి తాము ఉంటున్న ప్రాంతంలో ఆ పోలీసుస్టేషన్ పరిధిలోకి రాదని తెలిసి వెనక్కు వచ్చాడు. అదే సమయానికి అతడి సోదరి సమీప బంధువుకు సమాచారం ఇచ్చింది. అప్పటికే కుటుంబ కలహాలు, రాజీలు ఉండటంతో ఆందోళన చెందిన ఆయన.. మహేందర్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నాడు. అయితే అతన్ని లోపలకు రానివ్వని మహేందర్‌రెడ్డి.. మేడిపల్లి ఠాణాకు వెళ్లి మిస్సింగ్ కంప్లయింట్ ఇద్దామంటూ తీసుకువెళ్లాడు.

# మీ అభిప్రాయం ఏంటి?

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంలో కాంగ్రెస్ పార్టీ నియమించిన మంత్రుల కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఆదివారం ప్రజాభవన్‌లో కమిటీ సమావేశమై రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి అభిప్రాయం తీసుకుంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు హాజరయ్యారు. కరీంనగర్ పర్యటనలో ఉన్న మరో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో కమిటీతో తన అభిప్రాయాన్ని పంచుకోగా, ఇంకో మంత్రి సీతక్క గైర్హాజరయ్యారు. సమావేశంలో భాగంగా కులగణన నుంచి బీసీ బిల్లును రాష్ట్రపతికి పంపేంతవరకు జరిగిన కార్యాచరణ, న్యాయపరంగా ఈ బిల్లు ఆమోదానికి తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి ఎన్నికలకు వెళితే.. ఎదురయ్యే అడ్డంకులు తదితర అంశాలపై ఏజీ సుదర్శన్‌రెడ్డితో కమిటీ చర్చించింది. ఆయన అభిప్రాయాలను విన్న కమిటీ సోమవారం కులగణనపై నియమించిన నిపుణుల కమిటీ చైర్మన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డితోపాటు అభిషేక్ మనుసింఘ్వి తదితర ఢిల్లీలోని న్యాయ కోవిదుల అభిప్రాయాలను కూడా తీసుకొని ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఈ కమిటీ ఈనెల 26వ తేదీకల్లా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంది. ఈ నివేదిక అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో తన వైఖరిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించనుంది. ఆ తర్వాత ఈనెల 29న జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వ నిర్ణయం వెల్లడి కానుంది.

# అర్థవంతమైన చర్చలు లేకుంటే... సభలు జీవచ్ఛవాలే!: అమిత్ షా

న్యూఢిల్లీ: చట్టసభల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరగాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆకాంక్షించారు. "సభల్లో అలజడి సృష్టించడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారింది. ఇది మంచి పరిణామం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంటు, అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకోవడం సరికాదు" అన్నారు. సభాపతులు తమ పనితీరుతో ఆ పదవి ఔన్నత్యం పెంచాలని పిలుపునిచ్చారు. 'ప్రజా సమస్యలపై చర్చకు నిష్పాక్షిక వేదికగా సభలను తీర్చిదిద్దాల్సిన, వాటిలో పక్షపాతానికి తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిదే. లేదంటే సభలు జీవచ్ఛవాలతో సమానమే" అన్నారు. అఖిల భారత స్పీకర్ల సదస్సును ఆదివారం ఢిల్లీ అసెంబ్లీలో ఆయన ప్రారంభించారు. స్పీకర్లు, శాసన మండళ్ల చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లను ఉద్దేశించి ప్రసంగించారు. సభల్లో అర్థవంతమైన సంవాదాలు జరగకపోతే దేశానికి తీరని నష్టమన్నారు. "చర్చలకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించడం సహించరానిది. విపక్షాలు సంయమనం పా టించాలి. కార్యకలాపా లు సజావుగా సాగేలా సహకరించాలి" అని సూచించారు. నిండుసభలో ద్రౌపదికి జరిగిన అవమానం ఎన్నో విపరిణామాలకు దారితీసిందని అమిత్ షా గుర్తుచేశారు. "సభా గౌరవం దిగజారితే దేశంలో కూడా అలాంటి దుష్పరిణామాలు తప్పవు. స్పీకర్ సారథ్యంలో జరిగే చర్చలతో దేశానికి ఎనలేని మేలు జరుగుతుంది. చట్టసభల భవనాలు జీవం పోసుకుంటాయి. స్పీకర్ అంటే సంరక్షకుడు, సేవకుడు. సమస్యల పరిష్కారానికి మేధోమథనమే ఉత్తమ మార్గం. "ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి సోదరుడు, స్వాతంత్ర్య యోధుడు విఠల్‌భాయి పటేల్ వందేళ్ల క్రితం సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. మన దేశంలో శాసనసభ చరిత్ర అప్పుడే మొదలైంది. అలాంటి విఠల్‌భాయి చరిత్ర ఇన్నాళ్లూ మరుగున పడింది" అని ఆవేదన వెలిబు చ్చారు.

# సురవరం పేరును శాశ్వతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీతక్క, ఎమ్మెల్యే బాలూనాయక్, కాంగ్రెస్ నేతలు చిన్నారెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. సురవరం మృతి తెలంగాణకు తీరని లోటు అని విచారం వ్యక్తంచేశారు. నిరాడంబర జీవితం గడిపిన సుధాకర్‌రెడ్డి ఏనాడూ తన సిద్ధాంతాలను విడిచిపెట్టలేదని కొనియాడారు. ఢబూర్గుల రామకృష్ణారావు, సూదిని జైపాల్‌రెడ్డి తరహాలోనే సురవరం సుధాకర్‌రెడ్డి కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు వన్నె తెచ్చారని అన్నారు. విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు, హరియానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, వినోద్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు సురవరం భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించి చిరస్మరణీయ ముద్ర వేసుకున్న సురవరం సుధాకర్‌రెడ్డి మరణం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేటీఆర్ అన్నారు. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని బండారు దత్తాత్రేయ నివాళులర్పించారు. సురవరం సుధాకర్‌రెడ్డికి సీపీఐ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్‌భవన్‌లో సురవరంకు ప్రభుత్వం అధికార లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించింది. అనంతరం మధ్యాహ్నం 3.20 గంటలకు ఆయన అంతిమయాత్ర మఖ్దూమ్‌భవన్ నుంచి నారాయణగూడ చౌరస్తా, చిక్కడపల్లి, ముషీరాబాద్ మీదుగా సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ గాంధీ మెడికల్ కాలేజీకి చేరింది. అంతిమయాత్రలో ముందు భాగంలో పోలీసు కవాతు ఉండగా, అనంతరం సీపీఐ వలంటీర్లు ఎర్ర జెండాల కవాతు, ప్రజానాట్య మండలి కళాకారుల విప్లవ తీతాలాపనల మధ్య యాత్ర కొనసాగింది. అనంతరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని ఆయన సతీమణి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, కుమారులు కపిల్, నిఖిల్ కలిసి గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇందిర, ప్రొఫెసర్ రమాదేవి, ప్రొఫెసర్ సుధాకర్‌కు అప్పగించారు. సురవరం భౌతికకాయానికి ఎంబామింగ్ (రసాయనాల పూత) చేసి భద్రపరుస్తామని.. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం వినియోగిస్తామని చెప్పారు. సురవరం తన కళ్లను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు డి.రాజా, కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, పల్లా వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ పెద్దిరాజు రవిచంద్ర, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ చట్టపరిధిలో పని చేయాల్సిందే

హైదరాబాద్: సినీ పరిశ్రమలో వ్యక్తులు.. వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందరూ చట్టపరిధిలో పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయమని చెప్పారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలుగు సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు పర్యవేక్షణ అవసరమని, ఇండస్ట్రీకి ఏం కావాలనే దానిపై ఒక కొత్త పుస్తకం రాసుకుందామని అన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని సూచించారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఇండస్ట్రీలో వివాదం ఉండకూడదనే కార్మికుల సమ్మె విషయంలో తాను చొరవ చూపించానని తెలిపారు. త్వరలోనే సినీ పరిశ్రమలోని కార్మికులతోనూ మాట్లాడతానన్నారు. అయితే కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, ఈ విషయంలో సంస్కరణలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులు, నిర్మాతలను తమ ప్రభుత్వం కాపాడుకుంటుందని, వారితోపాటు ప్రభుత్వమూ కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పరిశ్రమకు కొత్తగా వచ్చేవారిలో నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఇక సినిమా పరిశ్రమ కోసం స్కిల్ యూనివర్సిటీలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

# నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం



సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు ఎంతో కాలంగా రాజకీయ అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచిన సురవరం పార్థివ దేహానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తనకున్న జ్ఞాపకాలను అక్కడి నేతలతో పంచుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. "సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం కలిసి పోరాడాం. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చకు రావాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు విసిరిన సవాల్‌పై రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రాజెక్టును పూర్తిగా గాలికొదిలేసిన వైసీపీ నేతలు ఇప్పుడు సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును ముంచింది జగన్ అయితే, దాన్ని పూర్తి చేసే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టును వరదల్లో ముంచి, రివర్స్ టెండరింగ్ అనే పేరుతో డయాఫ్రం వాల్‌ను పూర్తిగా విధ్వంసం చేశారని అనగాని ఆరోపించారు. కేంద్రం కేటాయించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం నిర్వాసితులకు ఒక్క రూపాయి అయినా ఖర్చు చేసిందా అని ఆయన ప్రశ్నించారు. మొత్తం పాలనలో 3.40 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారని, బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించలేదని గుర్తుచేశారు. "పోలవరం నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేను" అని గతంలో అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు.౦26 నెలల పాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి, రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టునైనా సందర్శించి పనులు వేగవంతం చేసే ప్రయత్నం చేశారా అని అనగాని నిలదీశారు. వైసీపీ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 33 మంది మరణించారని, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ వంటి అనేక ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయని, వీటన్నింటికీ జగన్ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఆరోపించారు. దమ్ముంటే ఈ ప్రాజెక్టుల విధ్వంసంపై చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పనులపై ప్రత్యేక దృష్టి సారించారని అనగాని తెలిపారు. ఇప్పటికే మూడుసార్లు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించి, నిర్వాసితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని చెప్పారు. కేంద్రం నుంచి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించామని, ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న నిర్వాసితుల ఖాతాల్లో రూ.1000 కోట్లు జమ చేశామని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం కోసం రూ.6,705 కోట్లు కేటాయించామన్నారు. ప్రస్తుతానికి పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులను విజయవంతంగా పూర్తి చేశామని మంత్రి స్పష్టం చేశారు. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయిందని, ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. చెప్పిన సమయానికి, అంటే 2027 డిసెంబర్ నాటికి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసలు పోలవరం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని, చర్చకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామని అనగాని సత్యప్రసాద్ పునరుద్ఘాటించారు.



# బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపురం రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.80 లక్షల కోట్ల అప్పుచేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే రూ.2.20 లక్షల కోట్ల అప్పుచేసి ఒక్క మంచిపని కూడా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దామని చెప్పారు. కరోనా సమయంలో ఏడాదిపాటు ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రాకపోయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగించామని తెలిపారు. ఇప్పుడు 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుతో 42 ఫ్లైఓవర్లు, నాలుగు అత్యాధునిక ఆస్పత్రులు, 36 మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించిందని వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క కొత్త వంతెన గానీ మోరీని గానీ నిర్మించిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రావల్ల హైదరాబాద్‌లో రంగం పూర్తిగా కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా అరాచకాలతో నగరమంతా అతలాకుతలమైందని ఆరోపించారు. దుర్గంచెరువులో కాంగ్రెస్ హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా? అని సవాల్ చేశారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా.. పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. 20 నెలల్లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేకపోతున్నారని, ఒకవేళ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఈ కార్యక్రమానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

# శ్రావణమాసం.... 30 రోజులు నిత్య భజన కార్యక్రమము ముగింపు వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 24 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామములో గల హనుమాన్ భజనమండలి ఆధ్వర్యములో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో 30 రోజుల భజన కార్యక్రమము ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమము ప్రారంభ మొదటి రోజు నుండి ప్రతి నిత్యము భజనమండలి సభ్యులు, భక్తులు, మాతలు అందరూ కలిసి రాత్రి 8.00 నుండి 9.30 గం.ల వరకు శ్రీరాజరాజేశ్వర దేవాలయంలో ప్రతి నిత్యం ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో దాదాపు 100 భక్తులు నిత్య భజన కార్యక్రమములో పాల్గొని ముగింపు వేడుకలు ఘనంగా శుక్రవారం మరియు శనివారం రెండు రోజుల కార్యక్రమము లో మొదటి రోజు అమ్మవారి కార్యక్రమము పారాయణంతో ప్రారంభము అయి భజన కార్యక్రమము తరువాత భక్తులు అందరూ కలిసి సంహపంక్తి భోజన కార్యక్రమము నిర్వహించారు. రెండవ రోజు శనివారం భజన కార్యక్రమము తో ప్రారంభము అయి స్వామి వారికి మహా హారతి నక్షత్ర హారతి తో కార్యక్రమము ముగిసినది అని ప్రతి సంవత్సరము శ్రావణమాసంలో నిత్య భజన కార్యక్రమము గత 20 సంవత్సరముల నుండి లోక కళ్యాణార్థము నిర్వహించుచున్నాము అని హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నర్సయ్య, తెలిపినారు. ఇట్టి కార్యాక్రమము మొత్తం ఆలయ ప్రధాన అర్చకులు అంగడి మఠం భువనేశ్వర్ ఆధ్వర్యములో జరిగినాయి అని తెలిపినారు..ఇట్టి కార్యక్రమము లో హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షులు



మిట్టపల్లి దామోదర్, కోశాధికారి అనుమల్ల మల్లేశం, భజనమండలి సభ్యులు వేముల వెంకటయ్య, బొమ్మకంఠి సురేష్, ఎల్లేశ్వరం అశోక్, ఉరుమడ్ల వాసు, ఎంబారి మల్లేశం, పొలాస ప్రభాకర్, సాగి వినోద్ రావు , వేణు రావు, కొప్పుల గంగారెడ్డి, బండారు ముత్తయ్య, ఎండపల్లి శేఖర్ చలిగల్, అయోధ్య, ఉప్పుమడుగు గ్రామాల భజనమండలి సభ్యులు శ్రీ లలితాదేవి అమ్మవారు పారాయణం కార్యక్రమ భక్తులు దేవాలయ అనువంశిక కమిటీ అధ్యక్షులు నామని శేఖర్ మరియుసభ్యులు పాల్గొన్నారు.....



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

### ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్న పూర్వ విద్యార్థులు

వార్త మిర్రర్, మల్కాజిగిరి: మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని మల్కాజ్గిరి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఎవరెవరు ఏ వృత్తిలో స్థిరపడ్డారో అడిగి తెలుసుకుని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికీ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులు ఇప్పుడు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఎక్కడ చదువుతున్నామన్నది కాదు ఎంత శ్రద్ధతో చదువుతున్నాం అనేది ముఖ్యమని వారు తెలిపారు. చదువుని ఇష్టపడి చదివిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, హనుమయ్య, హేమలత, షీలా, రాములు, సావిత్రి పూర్వ విద్యార్థులు జోసెఫ్ ,ప్రదీప్, సంతోష్ ,రాజ్ కుమార్, బాలయ్య, సందీప్, ప్రవీణ్ ,సుబ్బు ,బాబు పాల్గొన్నారు.




## భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యాలయం ముగ్ధం భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు

### సూరవరం మృతి దేశ పేద కార్మిక కర్షక వర్గాలకు తీరని లోటు సీనియర్ అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ మాజీ కార్యదర్శి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు, పోరాట యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, సీనియర్ అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి మృతి భారతదేశంలోని పేదల, కార్మికుల, కర్షకులకు తీరనిలోటని అన్నారు, విద్యార్థి దశ నుంచి పేదల పక్షాన కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేస్తూ పార్లమెంటు సభ్యుడిగా వామపక్ష ఉద్యమాలను బలోపేతం చేసిన నాయకుడని అన్నారు, తన జీవితాంతం పేదల పక్షాన పోరాడడానికి సురవరం సుధాకర్ రెడ్డిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సూర్యప్రకాష్ , నంద్యాల శ్రీనివాసరావు, దోషవాడ వెంకటేష్, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పుట్టపాక పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 24 ( వార్త మిర్రర్ ): నారాయణపూర్ మండలంలో నీపుట్టపాక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి పూర్తిచేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు పుట్టపాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులను కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏడుకొండలు, కల్పలత, వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్రీరాములు, మోహినుద్దీన్, రవీందర్, జలంధర్ మరియు ఈ కార్యక్రమంలో 76 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు..



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) ఆగస్టు 24 : గట్టుప్పల మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గట్టుప్పల మండల అధ్యక్షుడు నామని జగన్నాథం పగిళ్ల కలమ్మ యాదయ్య 54,000 .బండారి రాజు యాదయ్య 60000 చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పగిళ్ల యాదయ్య పగిళ్ల వెంకటయ్య మహమ్మద్ అబ్బాస్ చెరుపెల్లి సత్తయ్య మహమ్మద్ నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## బిట్కూరి బిక్షపతి కార్యదీక్షుడు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సైనికుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన -ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన (ఆర్ ఎస్.కె) ఫౌండేషన్ సభ్యులు బిట్కూరి బిక్షపతి జన్మదినం సందర్భంగా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో బిట్కూరి బిక్షపతి జన్మదిన వేడుకలని ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బిట్కూరి బిక్షపతి కృత నిశ్చయంతో, అంకితభావంతో, సేవా గుణంతో నలుగురులో నడిచే నాయకుడు అని అన్నారు. ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ద్వారా భువనగిరి మండలంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని తన భుజాలపై వేసుకొని కార్యక్రమాలని దిగ్విజయంగా నిర్వహించే కార్యదీక్షుడు బిట్కూరి బిక్షపతి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ యువకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## సూరారం విఐపి ఫంక్షన్ హాల్ లో 26వ జాతీయ కుంగ్ ఫు పోటీలు నిర్వహణ

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన హయత్ నగర్, శాంతినగర్ కాలనీలకు విద్యార్థులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్, సూరారం విలేజ్ విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ టైగర్స్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో 26 వ జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలలో నిర్వహించామని, హయత్ నగర్ మాస్టర్ శివగౌడ్ తెలిపారు. ఈ పోటీలలో 13మంది విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవాసం చేసుకున్నారు. హయత్ నగర్, శాంతి నగర్,మరియు సాయినగర్ కాలనీ కీ చేసిన విద్యార్థులు అండర్ కటస్ 12వ విభాగంలో జైన్యశ్రీ , చరణ్ గోల్డ్ మెడల్,జ్యోతి, కారుణ్య సిల్వర్ మెడల్,సృజన్,వెంకట్ బ్రోజ్ మెడల్ మరో ఏడుగురు విద్యార్థులు కూటమి విభాగంలో నిశాంత్, జతిన్ ఓల్డ్ మెడల్ శివభార్గవ్ , శివ ధనుష్,రిషి భవాని ప్రసాద్,రిత్విక్ సిల్వర్ మెడలు సాధించారు ,అలాగే రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన శరీర దృఢత్వం, గుండె ధైర్యం, మంచి ఆరోగ్యం ఉత్సాహం,మేధస్సు ఎంతో తమకు తాము రక్షించుకోవడం కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రాండ్ మాస్టర్ శివకోటి విద్యార్థులు తల్లిదండ్రులు కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ను అభినందించారు



## బాలాపూర్ భారీ గణనాథుడి ప్రతిష్ట మహోత్సవానికి కొండ విశ్వేశ్వర రెడ్డిని ఆహ్వానించిన కొలను శంకర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 ..భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర రెడ్డిని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ నవరాత్రిల పూజలో పాల్గొనాలని గణేశుని దర్శనానికి రాష్ట్ర బిజెపి నాయకులు బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్యెం నిరంజన్ రెడ్డి, గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు , పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్, నవారు శ్రీనివాస్ రెడ్డి, జోరాల ప్రభాకర్, రామిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు







## స్వర్ణ నంది అవార్డు అందుకున్న రామ రాజేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24 ..... జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఎస్ఎఫ్ఏ రామ రాజేష్ కు స్వర్ణ నంది 2025 అవార్డు లభించింది. ఈ మేరకు కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలో తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును మాజీ ఇరిగేషన్ చైర్మన్ వేణుగోపాల చారి, దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా రామరాజేష్ అందుకున్నారు. కరోన సమయంలో సేవలు, చెత్త పాయింట్ల వద్ద చెత్త వేయకుండా చేసిన కృషి గుర్తించి కీర్తి ఆర్ట్స్ ఫౌండేషన్ వారు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ కె. రామ రాజేశ్వరరావు, కీర్తి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు బిందు, కాపర్ సర్కిల్ బి ఆర్ టి యు అధ్యక్షులు జి .కురుమన్న తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 .. మహేశ్వరం మండలం పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ కీర్తిశేషులు బొల్లె పాక రవీందర్ మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన గట్టుపల్లి గ్రామం చేరుకొని రవీందర్ పార్టీవ దేహానికి పూలమాలవేసి రవీందర్ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు...వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

## శాంతినగర్ లో ఏరులై పారుతున్న మురుగు నీరు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24... తార్నాక డివిజన్ పరిధిలో జలమండలి పనులు పూర్తిగా స్థంభించాయి. ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు నీరు పరుగే దర్శనం ఇస్తుంది. గత వారం రోజుల నుంచి ఈ లాంటి ఆధ్వాన పరిస్థితి ఉన్నా జలమండలి అధికారుల పత్తా లేదని లాలాపేట, శాంతినగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా లాలాపేటలోని పలు బస్తీల్లో గత కొన్ని రోజుల నుంచి మ్యాన్హాళ్లు పొంగుతూ మురుగు నీరు ఏరులై పారుతుంది. లాలాపేట నుంచి శాంతినగర్ కు వెళ్లే మార్గంలో మ్యాన్ హెుల్స్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ మార్గం గుండా వెళుతన్న వాహనాల రాకపోకలకు సైతం ప్రమాదకరంగా తయారైంది.శాంతినగర్ రామాలయం రోడ్డులో మ్యాన్ హెూల్ పొంగి పొర్లుతూ దాదాపు అర కిలోమీటరు మేరకు మురుగు నీరు పారుతుంది. బస్తీ రోడ్లపై మురుగు నీరంతా ప్రవహిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.లాలాపేట విజయ డెయిరీ ఫ్లైవోర్ క్రింద డ్రైనేజీ పొంగుతుంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. త్రాగు నీటి కలుషిత సమస్య తలెత్తుతుందన్నారు.



## ఘనంగా ఆయాన్ష్ గౌడ్ జన్మదిన వేడుకలు పాల్గొన్న శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 24( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి నిఖిల్ గౌడ్ - సోనీ,ల కుమారుడు ఆయన్ష్ గౌడ్, జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క పుట్టినరోజు వేడుకలలో రాపర్తి కర్ణాకర్ గౌడ్,పాల్గొని అయాన్ష్ గౌడ్,కి పుట్టినరోజు బహుమతిని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు పున్న స్వామి నేత,వెల్లంకి వెంకటేష్ గౌడ్,దోమపెల్లి కిరణ్,రాపర్తి బిక్షం గౌడ్,బంధుమిత్రులు,సన్నిహితులు,తదితరులు,పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులుగా కరన్ కోట్ మల్లికార్జున్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 .. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామం నూతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు గా కరన్ కోట్ మల్లికార్జున్ ను ఎన్నుకోవడం జరిగినది ఆదివారం శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో ఒక కమిటీని ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్ కోశాధికారిగా బస్వా యాదయ్య గౌడ్ నిర్ణయించడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలుమాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



# స్వయంకృషితో యువత ఎదగాలి

### - కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ ఆగస్టు 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- యువత స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.ఆదివారం కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో ఆక్వారి శివ నూతనంగా ప్రారంభించిన తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎంటర్ప్రైజెస్ లో పేపర్ ప్లేట్ మేకింగ్ మిషన్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.అనంతరం నూతన షాప్ ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ను తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ శివ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాజీ ఉపసర్పంచ్ గణేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు మహేందర్ జలీల్ నాయకులు జంగయ్య ప్రభాకర్ నరసింహ సత్యనారాయణ జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ బిక్షపతి నరేందర్ జంగయ్య నాయకులు పాల్గొన్నారు.



## బాలాపూర్ వినాయక ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 ..మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బాలాపూర్ భారీ గణనాథుడి ప్రతిష్ట మహోత్సవానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఒంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మని గిరేష్, మున్నా, కొప్పుల రాజు, అరవింద్ గౌడ్, హరి గౌడ్, పాండు పాల్గొన్నారు.



## నేరాలను నివారించేందుకు లాలాగూడ పోలీసుల కమ్యూనిటీ పోలీసింగ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24... కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం లాలాగూడ ఎస్సై అమర్ సింగ్ పోలీస్ బృందంతో కలిసిలాలాగూడ రైల్వే మైదానంలో ప్రజలకు కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సిసి కెమెరాల ఉపయోగ%శీ% మాదకద్రవ్యాలు, 100 డయల్స్, సైబర్ క్రైమ్ 1930, గణేష్ విగ్రహాల భద్రత గురించి పోలీస్ అధికారి నాగేశ్వరరావు బిసి 1 తో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అమర సింగ్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ అనేది నేరాలను నివారించడానికి, తగ్గించడానికి, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి సమాజంతో కలిసి పనిచేసేందుకు కృషి చేస్తుందన్నారు. సమాజ%శీ%లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి పౌరులతో బలమైన బంధాలను ఏర్పరచు కునేందుకు ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసులకు మరియు పౌరులకు మధ్య అంతరాన్ని తగ్గించడమే అన్నారు. పోలీసులను సమాజంలో ఒక భాగంగా ఏకీకృతం చేయడం మరియు అందరూ కలిసి సురక్షితమైన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయడమే అన్నారు.

# ఐలాపురం గ్రామ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్



మిర్యాలగూడ, ఆగస్టు 24:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం ఐలపురం గ్రామంలో ప్రజా సమస్యలపై ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూమిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో ఉన్న విద్యుత్ పోల్, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్లు మొలవడంతో ఎర్త్ వచ్చి దారికి తగులుతున్నందున, అక్కడి ప్రజలకు కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఏర్పడింది. ఇది చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశం కావడంతో పాటు, ఎక్కువమంది రద్దీగా తిరిగే ప్రాంతం కూడా కావడంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యుత్ అధికారులు ఐలాపురం గ్రామానికి వచ్చి, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న చెట్లను తొలగించి, ఎర్త్ సమస్యను పరిష్కరించి, ప్రజలకు కరెంట్ షాక్ రాకుండా తగిన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ మాట్లాడుతూఅదే విదంగా గ్రామంలో మరో తీవ్రమైన సమస్య డ్రైనేజీ పైకప్పు కూలిపోవడం. చీకట్లో చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు డ్రైనేజీలో పడిపోతూ గాయాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురికి గాయాలయ్యాయని కాళ్లు చేతులు విరిగే ప్రమాదం తలెత్తె అవకాశం లేకపోలేదని ఇది అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే కర్తవ్యం అధికారులదేనన్నారు. డ్రైనేజీపై కూలిపోయిన పైకప్పును వెంటనే పునరుద్ధరించి, రంధ్రాలను పూడ్చి, ప్రజలకు భద్రత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు హనుమానాయక్, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కృష్ణా నాయక్, రూప్లానాయక్, సాయన్న, శ్రీనునాయక్, రవీందర్, భజననాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాభై సంవత్సరాలు నిండిన రజకులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

## రజకులకు రక్షణ చట్టం చేయాలి: టిఆర్‌విఎస్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24........ 50 సంవత్సరాలు నిండిన రజకులకు వృద్ధాప్య పెన్షన్, రజకులకు రక్షణ చట్టం చేసి, భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతి ఉపేందర్ తార్నాక డివిజన్ సదస్సులో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తార్నాక డివిజన్లోని దోబిగట్లో జరిగిన రజక వృత్తిదారుల సంఘం తార్నాక డివిజన్ సదస్సు సంగం జిల్లా సహాయ కార్యదర్శి రాపర్తి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి, ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ఉచిత విద్యుత్ %బా%- 2 నుండి%బా%-4 కు మార్చాలని, బీసీ రుణాలు వ్యక్తిగతంగా 10 లక్షలు, సొసైటీకి 30 లక్షలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని , ప్రభుత్వ శాఖలలో దోబి పోస్టులను రజకులచే భర్తీ చేయాలని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సు లో సంఘం మాజీ నగర కార్యదర్శి రాపర్తి అశోక్, సిఐటియు నగర నాయకులు ఎం అజయ్ బాబు మాట్లాడుతూ రజకులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని, రజకులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నాయకులు సర్దార్ అశోక్, జ్యోతి దర్గయ్య, రజక సేవా సంఘం అధ్యక్షులు జి రమేష్, వి.మైసయ్య, సాలయ్య,ఎ. హనుమంతు,తిరుపతి, పొన్న రాజు, యామంకి రవి, పోతరాజు గోపి, కే రాములు, సురేష్ రాజయ్య తదిరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - కెంచ ఆంజనేయులు

కల్వకుర్తి ఆగస్టు 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన కోల్ల పెంటయ్య హఠాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెంచ ఆంజనేయులు మృతుడు కోల పెంటయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పెంటయ్య కుటుంబానికి తక్షణ సహాయంగా రూ"5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మంగ ఎల్లయ్య,కిష్టారెడ్డి, ఎం భాస్కర్,పి శేఖర్ గౌడ్, ఏ శివయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారం ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 .. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రామకృష్ణ పురం డివిజన్ లో అల్మాపురి ఎక్స రోడ్, శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారం ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



## కుర్మిద్ద మల్లారెడ్డి గండి (సీసీ రోడ్డు)ను పరిశీలన

### ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి,ఆగస్టు 24 నవభూమి న్యూస్:- కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామ పంచాయతీలో గల మల్రెడ్డి గండి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. చుట్టు పక్కగ్రామాల ప్రజలకు వర్షం పడిందంటే చాలు రెండు, మూడు రోజుల వరకు ఆ సిసి రోడ్డు నుంచి రాకపోకలు నిలిచిపోతాయి.రోడ్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తక్షణమే అధికారులతో మాట్లాడడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు కృషి చేస్తానని ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రజా సమస్యల పై పోరాడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఓయూకు రావడన్ని స్వాగతిస్తున్నాము : బీసీఎస్ఎఫ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24 .... పదేళ్ల పాలనలో ఓయూ అభివృద్ధి కి నోచుకోలేదు, ప్రజాపాలన ప్రభుత్వం లో ఓయూ లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాకను బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ స్వాగతం తెలుపుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కి బీసీ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గౌరవంగా వినతి తెలియజేస్తున్నాము. మీ నాయకత్వం లో యూనివర్సిటీ అభివృద్ధి దశ లో ముందడుగు వేయాలి అని కోరుతున్నాము.ఓయూ అభివృద్ధి కి 1000కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి.ఓయూ లో ఆధునాతన హాస్టల్ భవనాలను నిర్మించాలి.ఓయూ లో పీహెచ్డీ ఎస్సీ ఎస్టీ బీసి విద్యార్థులకు ఫెలోషిప్స్ అంద జేయాలి,ల్యాబ్, గ్రంధాలయం సౌకర్యాలను మెరుగు పరిచాలి. గత ప్రభుత్వం పెంచిన ఫీజులను తగ్గించాలి.యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న, సరిపడ 1000 అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి.పీహెచ్డీ, ఓయూ పీజీ కౌన్సిలింగ్ లో 42% రిజర్వేషన్ ను అమలు చేయాలి.ఓయూ లో పెండింగ్ లో ఉన్న మెస్, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి.7500 కోట్ల ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్ లను విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల ఆర్థిక%శీ%గా చేయూత నివ్వాలి.యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించాలి.ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీ లను రద్దు చేయాలని పేర్కొన్నారు.తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్ మాదిరిగా రాష్ట్రము లో (జాతీయ విద్యా విధానం )2020ని అమలును నిలిపి వేయాలి.ఓయూ స్వయం ప్రతిపతి కి భంగం కలగకుండా, క్యాంపస్ ప్రజాస్వామ్యం ను రక్షించాలి.విద్యారంగంలో సమూల మార్పులు చేస్తూ, యుద్ధంప్రతి పాదానంగా నిరుద్యోగ సమస్య కు పరిష్కారం చూపాలి.ఓయూ లో పరిశోదన కు కావలిసిన అవకాశాలు కల్పించాలి. అని వారు తెలిపారు.



## రాపర్తి వారి అతిధుల కోలాహలం మధ్య రాపర్తి ఆయాన్ష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### రాపర్తి ఆయాన్ష్ గౌడ్ ను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో రాపర్తి నిఖిల్ గౌడ్ -సోనీ కుమారుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాపర్తి ఆయాన్ష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో రాపర్తి బుచ్చయ్య గౌడ్- రాములమ్మ కుటుంబ సభ్యులు సీనియర్ అడ్వకేట్, వివేకానంద యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్వర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత రాపర్తి సురేష్ గౌడ్, ప్రముఖ యువ వ్యాపారవేత్త రాపర్తి సంతోష్ గౌడ్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. రాపర్తి ఆయాన్ష్ గౌడ్ కు చిరు కానుకలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపర్తి దేవేందర్ - కౌసల్య ,రాపర్తి వారి బంధుమిత్రులు, నారాయణపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

